# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : బుధవారం 28 మే 2025

DIGITAL EDITION


## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్



ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరంపై విచారణలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతానని తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే న్యాయనిపుణులతో ఆయన చర్చించినట్లు సమాచారం.జస్టిస్ పి సి ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతుంది. ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ కమిషన్ జూన్ 5న హాజరుకావాలని కేసీఆర్కు నోటీసులు పంపిన విషయం తెలిసిందే. కమిషన్ ముందుకు వెళ్లకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళున్నాయని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. దీంతో కేసీఆర్ విచారణ కమిటీ ముందుకు వెళ్లనున్నారు.

## లాటరీలో231 కోట్లుఅదృష్టం




ప్రజా గొంతుక డెస్క్ చెన్నైకు చెందిన 56 ఏళ్ల శ్రీరాం రాజగోపాలన్ జీవితంలో చోటుచేసుకుంది. గతంలో రిటైర్డ్ ఇంజినీరుగా పని చేసిన ఆయన, ఇప్పుడు ఒక్క రాత్రిలోనే కోటీశ్వరుడిగా మారారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నిర్వహించే అత్యంత ప్రఖ్యాతిగాంచిన 'ఎమిరేట్స్ డ్రా మెగా7' లాటరీలో ఆయన ఏకంగా 231 కోట్ల రూపాయలు గెలుచుకున్నారు. ఒక సామాన్య వ్యక్తి నుంచి అంతటి మొత్తం గెలవడం అక్షరాలా కలలాంటిదే.భారీ విజయం తన జీవితాన్ని ఒక్కరోజులోనే మార్చేసిందని శ్రీరాం రాజగోపాలన్ తెలిపారు. 'ఇదంతా ఇంకా కలలా అనిపిస్తుంది. ఒక సాధారణ వ్యక్తిగా జీవిస్తున్న నా జీవితం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు నా సమయం వచ్చింది,' అని ఆత్మవిశ్వాసంతో అన్నారు. ఇంతకుముందు వరకు తన ఖాళీ సమయాల్లో ఇంటర్నెట్ బ్రౌజింగ్ చేయడం, సమాచారాన్ని చదవడం అతనికి అలవాటు. అదే ఆసక్తితో ఆన్‌లైన్ లాటరీల గురించి తెలిసి, సరదాగా ఒకసారి ప్రయత్నించడం ఊహించని విజయాన్ని తీసుకొచ్చింది.

## శోభనకు పద్మభూషన్..
## మందకృష్ణకు పద్మశ్రీ



ప్రజా గొంతుక డెస్క్ పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి పురస్కారాలను ప్రదానం చేశారు.కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషన్ అందుకోగా.. ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

## 19 ఏళ్ల కలను నెరవేర్చిన సీఎం



ప్రజా గొంతుక డెస్క్ వరంగల్‌కు చెందిన బి.రాజశ్రీ 19 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కారుణ్య నియామకం కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు.రాజశ్రీని హోం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ.. ఆ కుటుంబంలో సంతోషం నింపారు.

## తెలంగాణలో భారీ వర్షాలు..



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని, జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఆరోపణ నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం



ప్రజా గొంతుక డెస్క్ జగన్‌కు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ విసిరారు. ఉరసా కంపెనీకి ఎకరం 99 పైసలకు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా అని స్పష్టం చేశారు.మీడియాతో చిట్ చాట్ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం పరిశ్రమలను తరిమేసింది. ఉరసా సంస్థకు 99పైసలకు ఎకరా భూమి ఇచ్చినట్లు జగన్ నిరూపిస్తే, రాజీనామా కు నేను సిద్ధం. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చాం, ఉరసాకు మార్కెట్ ధరకే భూములిచ్చాం. విశాఖలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేము. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేస్తోంది. మద్యం కుంభకోణం లో జగన్ వైఖరి దొంగే దొంగా దొంగా అన్నట్లు ఉంది. రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ ఒక్కటీ బయటకు పోదు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం లేదు..అని మంత్రి లోకేశ్ విమర్శించారు.విశాఖలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేము. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేస్తోంది. మద్యం కుంభకోణం లో జగన్ వైఖరి దొంగే దొంగా దొంగా అన్నట్లు ఉంది.వైసీపీ ప్రభుత్వం పరిశ్రమలను తరిమేసింది. ఉరసా సంస్థకు 99పైసలకు ఎకరా భూమి ఇచ్చినట్లు జగన్ నిరూపిస్తే, రాజీనామా కు నేను సిద్ధం. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చాం, ఉరసాకు మార్కెట్ ధరకే భూములిచ్చాం. విశాఖలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేము.

# గుంతల మయం అయిన రాయచూర్ గద్వాల రోడ్డుకు మట్టి కొట్టించిన..

కేటి దొడ్డి మండలం ఎస్సైబిజ్జ శ్రీనివాసులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామ సమీపాన గుంతల మయంగా మారిన కాలువ రోడ్డు పై మట్టి వేయించారు. అలాగే కాలువకు రెండు వైపులా రోడ్డును మరిచారు వానాకాల సీజన్ వచ్చిందంటే బురద నీటిలో ప్రయాణాలు ఇబ్బందులకు గురవుతున్న ద్విచక్ర వాహనాలు ఇతరత్రా వాహనాలు అనే సోషల్ మీడియా కథనానికి స్పందించిన... కేటి దొడ్డి ఎస్ఐ బిజ్జ శ్రీనివాసులు కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు పై కథనానికి స్పందించి వానా కాలా సీజన్ దృష్టిలో పెట్టుకొని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు అంతరాయం కలగకుండా సొంత ఖర్చులతో మట్టితో కాల్వ బ్రిడ్జి కి రెండు వైపులా బురదమ యంగా మారిన రోడ్డును సదను చేయించారు. మరియు మానవతా దృక్పథంతో స్పందించి రోడ్డును బాగు చేయడంతో వాహనదారులు కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించి బురదమయంగా మారిన రోడ్డును బాగు చేయడంలో చొరవ తీసుకున్న కేటి దొడ్డి మండలం ఎస్సై శ్రీనివాసులకు, ఉముత్యాల గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ ఉపసర్పంచ్ ఈరన్న గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# లైసెన్స్ సర్వేయర్లకు కిట్లు అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్‌లక్ష్మి నారాయణ

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక



మంగళవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు అదనపు కలెక్టర్ శిక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం భూమి హక్కుల రికార్డులను పారదర్శకంగా నిర్వహించేందుకు లైసెన్స్ సర్వేయర్లను ప్రారంభించిందని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ప్రాక్టికల్ పనితీరులో నైపుణ్యం కలిగి ఉండేందుకు,ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో థియరీతో పాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడా ఉన్నందున,అభ్యర్థులు కష్టపడి నేర్చుకోవాలని సూచించారు. భూభారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ వంటి ప్రక్రియల్లో సర్వే మ్యాప్‌లు తప్పనిసరిగా ఉండడంతో, గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల ప్రాధాన్యత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు పరీక్ష,అనంతరం లైసెన్స్‌డ్ సర్వేయర్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఏ.డి.రామ్ చందర్,శిక్షణ పొందుతున్న అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో టీబి ముక్త అభియాన్

క్షయ వ్యాధి రక్తపోటు హెచ్ఐవి ధూమపానము మధుమేహము తదుపరి వ్యాధులపై అవగాహన.
డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్,జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో టీబి ముక్త అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్,జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలో కామన్ పల్లి,చాపలగూడం టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి రక్తపోటు హెచ్ఐవి ధూమపానము మధుమేహము తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించినారు. అవసరమైన వారికి టీబీ టెస్ట్ డోస్ ఎక్రే పరీక్షకు పంపించినారు. పరీక్షలు అవసరమైన వారికి చేయించి,15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును మరియు వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడునని అన్నారు. ముఖ్యంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి 60 మందికి పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాదమ్మ,ఎస్టిఎల్ఎస్,నవీన్ గౌడ్,గోపాల్,టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్,నవీన్ మరియు ఏఎన్ఎం జంగమ్మ,ఆశలు,ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే.. అక్రమ అరెస్టులా?

రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల సర్పంచుల సంఘం చాపలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,అంతారం తండా మాజీ సర్పంచ్ రవిలాల్,బిందెం గడ్డ తుల్జ నాయక్,గణపురం మాజీ సర్పంచ్ గోపాల్ ఎత్తుకలువ తండా మాజీ సర్పంచ్ లోక్యానాయక్,బొమ్మిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే,అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పరిగి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకుంటారనే నిమిత్తం మాజీ సర్పంచుల బిల్లులు అడుగుతారనే సాకుతో అక్రమ అరెస్టు చేయడం కుల్కచర్ల పోలీసు స్టేషన్ కు తరలించడం దారుణమని అన్నారు. వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు మాజీ సర్పంచుల పోరాటం ఆగదని హెచ్చరించారు.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి 50,000/-రూ విరాళం అందజేసిన వంగాల నారాయణరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 27 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సాధన పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి శాయంపేట మండల మాజీ జెడ్పిటిసి వంగలరమాదేవి-నారాయణ రెడ్డి 50000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో సాధనపల్లి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి షేక్ గౌస్, మాజీ సర్పంచ్ కత్తుల సాంబయ్య ,గ్రామ పెద్దలు ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి, సాదు శీను మిట్టపల్లి సదానందం, మిట్టపల్లి శీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లోక మాత,రాజమాత అహల్య భాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 27 (ప్రజా గొంతుక ):



జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం డికె. బంగ్లా లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా కార్యశాల కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా డేటా సెల్ కన్వీనర్ విజయ భవాని హాజరయ్యారు. దేశం కోసం సనాతన ధర్మం కోసం పోరాడిన వీర వనిత లోకమాత అహల్య భాయి హెూల్కర్. రాజమాత అహల్య భాయ్ ఒక సాధారణ కుటుంబంలో పుట్టింది. ఆమె గొప్ప శివ భక్తురాలు .. 1733లో అతి చిన్న వయసులో వివాహమైన ఆహల్య భాయి కి 1754లో ఓ యుద్ధంలో అహల్య భాయి భర్త మరణించడం తో చిన్న వయసులోని రాజ్యాధి కారం చేపట్టి 30 ఏళ్లలో పాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తన హయాంలో పెద్ద సంఖ్యలో కోటలు దేవాలయాలు నిర్మించి పరిపాలన సమయంలో దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు. మహేశ్వరం చీరలు అను కొత్త నేతను అందుబాటు లోనికి తెచ్చింది. ప్రజలు ఈ చీరల పట్ల అత్యంత మక్కువ చూపేవారు. ఈనా టికీ మహేశ్వరం చీరలు మహారాష్ట్ర లోనే కాక భారతదేశమంతటా ప్రసిద్ధి చెందాయనడంలో అతిశయోక్తి లేదు. అహిల్యాబాయి మహేశ్వ రంలో పెద్ద వస్త్ర పరిశ్రమను స్థాపించింది. సంతానం లేని వితంతువుల ఆస్తులు జప్తు చేయాలనే విధానాన్ని కూడా అహల్యా భాయ్ రద్దు చేసింది. అహల్యా భాయి పాలన మరాఠా సామ్రాజ్య చరిత్రలోసువర్ణ యుగంగా గుర్తుంది పోతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, ఈ కార్యక్రమం కన్వీనర్ రవికుమార్ ఎక్బోటే, కో కన్వీనర్ అక్కల రమాదేవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్,ఈ కార్యక్రమ మెంబర్స్ స్వప్న, శోభారాణి, తదితరులు ఉన్నారు..

# కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పరచాలన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ట్రాఫిక్ సమస్య, నత్తనడకన కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు, శానిటేషన్ సమస్యలతో పాటు పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... గత పదేళ్ల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరానికి దీటుగా శివారు మున్సిపాలిటీలైనా కొంపల్లి, దుండిగల్, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా మరింత అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ రెడ్డి, కమిషనర్ కృష్ణారెడ్డి, మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ ఇంచార్జ్ సిఐ హనుమాన్ గౌడ్, ఇంజనీరింగ్, ఇరిగేషన్ లతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# అమావాస్య సందర్భంగా స్వామివారి కళ్యాణం..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం పాగుంట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు నేడు శ్రీ స్వామి వారి కళ్యాణం ప్రతి అమావాస్య కు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకుని అనుకున్న కోరికలు నెరవేరిన వారు స్వామివారి కళ్యాణం ప్రతి అమావాస్యకు చేయిస్తూ ఉంటారు. అలాగే స్వామి వారి పూజకు కావలసిన పళ్ళు పూలు కొబ్బరి టెంకాయలు అన్నదాన కార్యక్రమాలు సమర్పించుకొని స్వామి కళ్యాణం చెయించు దాతలు దూరప్రాంతాల నుండి వచ్చిస్వామివారి మొక్కుబడి అమావాస్య రోజున చెల్లించుకుంటారు అని అర్చకులు తెలిపారు.

# కర్క నాగరాజు ఆధ్వర్యంలో రమాభాయి అంబేద్కర్ 90 వ వర్ధంతి

ప్రజా గొంతుక కూకట్పల్లి




కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ లో రమాబాయ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం ఏ.ఐ.ఏ.వై.యస్ గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏ.ఐ.ఏ.వై యస్)అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం మాత రమాబాయ్ అంబేద్కర్ 90వ వర్ధంతి ని నిర్వహించారు. మూసాపేట్ గూడ్సషెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య విచ్చేసి రమాబాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ..... మాత రమాబాయ్ అంబేద్కర్ అంటే ఒక త్యాగం, ఒక పోరాటం ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుందనటానికి రమాబాయ్ జీవితమే ఉదాహరణ అన్నారు. చిన్న తనంలోనే అంబేద్కర్ ను బొంబాయి ఫిష్ మార్కెట్ లో వివాహం చేసుకొనే సమయానికి ఆమే వయస్సు తొమ్మిది సంవత్సరాలు ఉన్నత చదువుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళ్ళినప్పుడు ఇంటి భాద్యత తీసుకొని పిడుకలు అమ్మి కుటుంబం తో బాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేదని రమాబాయ్ కి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లల మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యం పడక బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమబాయ్ అంబేద్కర్ అని వారు తెలిపారు.తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూస్తూ తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుందన్నారు.ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నారన్నారనడంలో సందేహం లెదు.చివరికి ఈ పోరాటం లో అలిసి జబ్బుపడి చివరగా 1935 మే 27వ తేదీన విషజ్వరంతో మరణించింది. చనిపోయే సమయానికి ఆమె వయస్సు 35 సంవత్సరాలు అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య తో పాటు అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య,యాదయ్య యాదవ్,శివరాజ్ యాదవ్,కర్క నిఖిల్,శారదా, పెరుమాండ్ల గోపాల్,పాషా,గురజాల రాజు,యాసీన్,కర్క చిన్న సాయి,చక్రి,బొమ్మర్ది దశరథ్,రమేష్ పాటిల్,కర్క మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 31న ఛలో వరంగల్

-పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ అన్నకు,
ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలి వెళుతున్న, జోగులాంబ గద్వాల జిల్లా
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా గొంతుక):

భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్నకు ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ కు బయలుదేరడమైనది నేడు ఎంపీడీఓ ఆఫీస్ లో పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కొంకాల భీమ్మన్నా మాదిగ హాజరై మాట్లాడారు మరియుఅదే రోజు హనుమకొండ లోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మా ర్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు.హసన్పర్తి మండలంలోని ఎమ్మా ర్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిం దని అన్నారు.ఈ కార్యక్రమంలో ... ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జాతీ య రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకు లు సంధ్య అశోక్ మాదిగ డీకే. సుందర్ రాజు మాదిగ ఎల్కూర్ భాస్కర్ మాదిగ గంజిపేట పరుశురాం ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఐజ ఆంజినేయులు మాదిగరాజోలి భాస్కర్ మాదిగగట్టు యేసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షులుమన్యం మాదిగవిజయ్ భాస్కర్ మాదిగ ఎంఎల్ఎఫ్ నాయకులుయల్లప్ప మాదిగ రాజశేఖర్ మాదిగఎలీషా మాదిగతదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ నమస్సులతో ...పోగుల రాజేష్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుఒక ప్రకటనలో తెలిపారు.

# అంబేద్కర్ రమబాయ్ గొప్ప మానవతవాది

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



అంబేద్కర్ సతీమణి రమాబాయ్ 90 వ వర్ధంతి సందర్బంగా షాపూర్ నగర్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ రామాబాయ్ ఓపిక వల్లే అంబేద్కర్ చదువుకొని ఈ దేశ ప్రజల కోసం అత్యున్నతమైన రాజ్యాంగం రాయగలిగారని తన నలుగురి సంతానంలో ముగ్గురు చనిపోయినప్పటికి ఎంతో దుఃఖం ఉన్నప్పటికి అన్నింటిని దిగమించుకొని అంబేద్కర్ కు సహకరించరాని అలాంటి గొప్ప మానవత వాది జీవితాన్ని స్పూర్తిగా తీసుకోని పనిచెయ్యాలని కార్యకర్తలను కోరారు.ఈ సమావేశానికి మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు, కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, నాగయ్య, కనకయ్య,విట్టల్,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశిలా క్షేత్రంలోఅమావాస్య పూజలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా గొంతుక ):



అపర తిరుపతిగా విలసిల్లుతు భక్తుల కోరికలు తీరుస్తున్న ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో నిండిపోయింది. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఎంతో పురాతన మైన మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రానికి వేలాదిమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. అమావాస్య సందర్భంగా వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ యాజమాన్యం ద్వారా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు అలాగే రాత్రి శివ శివాని టెక్నో స్కూల్ శాంతినగర్ వారిచే అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు రాత్రి 7 గంటలకు స్వామివారి రథోత్సవం సేవ మరియు పల్లకి సేవ ఉంటుందని తెలిపారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మన్యంకొండ కురుమూర్తి దేవస్థానాల కన్నా ఎంతో చరిత్ర గల మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ద్వైత అద్వైత విశిష్టతవైత సిద్ధాంతాలకు నిలవైన ఈ క్షేత్రంలో భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ ఉన్నాడు.

# జూన్ ఒకటవ తేదీన జరుగు సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయండి

రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణపూర్ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ జరుగు పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయాలని రాజీవ్ చౌక్ బిజోన్ సెంటర్లో వ్యాపారులకి మహాసభల కరపత్రాలను పంపిణీ చేసినారుఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసినటువంటి పార్టీ మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలను నిర్వహించుకొని నూతన కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుంది అనిజూన్ ఒకటి న మహాసభ కూడా నిర్వహించనున్నామని ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొనడం జరుగుతుంది పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులునక్క వెంకటస్వామి, మిట్టపల్లి పౌలు మామిడి గోపి,మాదాస్ శంకర్,పోతర్ల రాములు,కారుకూరి రాయలింగు,బొయపోతుల కొమురయ్య,తోకల రాజన్న,మారపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఆస్పత్రి కాంట్రాక్ట్ కార్మికులకు దుస్తులు ఇవ్వడం లేదు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల కార్పొరేషన్ మంగళవారం నాడు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ బి హరీష్ చంద్ర రెడ్డి కి వినతి పత్రం అందజేసినారు అనంతరం మాట్లాడుతూజిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు కృష్ణ కన్స్టక్షన్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులకు విధినిర్వహణలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సంవత్సరానికి రెండు జతల (దుస్తులు) బట్టలు ఇవ్వడం లేదు. ఇస్తున్నట్లు రికార్డులు మాత్రం అధికారులకు చూపిస్తున్నారని సదరు కాంట్రాక్టర్ వెంటనే మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు దుస్తులు అందియాలని మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులను శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ అందరికీ సరిపడా దుస్తులు ఇతర సామాగ్రి అందించాలని సూపరిండెంట్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు రాయమళ్ళ నరసయ్య,సువర్ణ,లక్ష్మి,పద్మ లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణీచేసిన డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫార్సు ద్వారా మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు 11 లక్షల విలువ గల చెక్ లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఎంపీ రఘురామ్ రెడ్డి కృషితో చెక్ లు వచ్చిన సందర్భంగా వారికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ ఏ సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ నల్లమోతు సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు కన్నేటి సురేష్, గొడుగు కృష్ణ బోయినపల్లి మురళి సాదినేని రాంబాబు బండి వెంకటేశ్వర్లు చంద్ర వెంకట్రావు నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ గాలి కృష్ణ తుళ్లూరి రామయ్య కమతం లక్ష్మయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ సమస్యల పరిష్కరించాలి

శీలం నరసింహారావు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు....
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఉపాధి హామీ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న ఉపాధి వేతనాలను వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ పని సిబ్బందికి వేతనాలు రెగ్యులర్గా చెల్లించాలని పాత పద్ధతిలోనే పనులు కల్పించాలని ప్రతి కూలికి 200 పని దినాలు కల్పించాలని రోజుకు కనీసం 600 వేతనం ఇవ్వాలని ఇంకా పలు సమస్యలపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు వడ్రానపు మధు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం క్రమంగా ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తూ రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నారు అని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధి హామీ కూలిపైన ఉందని గుర్తు చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగు ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన బెల్లంపల్లి విద్యార్థులు.

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో పలువురు వక్తలు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. క్రీడల వల్ల క్రీడాకారుల్లో స్నేహ భావం పెంపొందుతుందని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ సంతోష్ యాదవ్ ను ఆయన అభినందించారు. పతకాలు సాధించిన ఎం. హన్సిత్, త్రీ నైన్, జి.లాహిత వర్మ, ఐ. చాణక్య, కె.ఈషాన్ వర్మ, ఎ. చిన్మయి చైత్రిక, ఎ. అక్షయ, ఎం. పార్ధు, బి. కార్తికేయ, వి సుహాన్, ఎండి. సానియా,ఎం డి. గౌసుద్దీన్, టి. మనో రిత్విక్, డి.దీక్షిత్, బి. లక్ష్మి సహస్ర, మొత్తం 24 మంది మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నగేష్ గోవర్ధన్, రాజన్న, సంతోష్, గణేష్ ఏకదంత మిత్రమండలి సభ్యులు శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
ప్రజా గొంతుక న్యూస్( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నర్వాయిపేట గ్రామానికి చెందిన జాడిశంకర్ మండలంలోని మెట్పల్లి శివారులో తనకు గల పట్టా భూమి వేరొకరి పేరిట చూపుతోందని, సవరించి తన పేరిట మార్పు చేసి పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన బోయిన రవీందర్, నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట రాజేశ్వరి తమ ప్రాంతంలో మీ-సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీ-సేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం ఇంధన్పల్లి గ్రామానికి చెందిన లసెట్టి గంగవ్వ గ్రామ శివారులో తనకు గల భూమికి సంబంధించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ నాయక్ గూడెంకు చెందిన మంగ శారద తనకు గ్రామ శివారులో ఉన్న భూమి రాళ్లవాగు ఎడమ కాలువలో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన అలం మహేందర్ తనకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోరు, మోటార్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు వచ్చాయని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భవానినగర్ లో పర్యటించిన కార్పొరేటర్ శేషగిరి

ప్రజా గొంతుక గాజులరామారం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోభవాని నగర్ కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, పారిశుధ్యం గురించి అసోసియేషన్ సభ్యులు బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కి తెలియజేయగా స్పందించిన కార్పొరేటర్ మంగళవారం పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కాలుకి ఆపరేషన్ చేయించుకున్న వెంకటేష్ ను సాయిని పరామర్శించారు.అనంతరం వై పాండు భార్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గోపాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, సుబ్రహ్మణ్యం, మణికుమార్,చంద్రశేఖర్ జగదీష్, ఖలీల్,నర్సింగ్ రావు, నాగరాజు, ఆదిశేషు,సాబీర్, ఖలీల్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




డి వై యఫ్ ఐ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయండి అని కల్లూరు మండల కన్వీనర్ కంచపోగు సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్లై పారుతున్న డ్రగ్స్ గంజాయి మద్యం గుట్కా ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ మాదకద్రవ్యాలను నిషేదించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అర్హులైన యువత యువకులు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 31వ తేదీన కల్లూరు మండలంలోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కల్లూరు మండలంలో ఉన్న యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# శ్రీ భగలాముఖి ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 27 :

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలో శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన పూజారి శ్రీ శాస్తుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



# మూడు లక్షల విలువైన గంజాయి పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 27 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందారిపేట క్రాస్ వద్ద శాయంపేట ఎస్సై పరమేశ్వర్ , సీఐ రంజిత్ రావు లు సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా పోలీసులు అతని వద్దకు వెళ్లి తన బ్యాగును తనిఖీ చేయగా తన వద్ద ఉన్న బ్యాగులో 6 కిలోల ఎండు గంజాయి లభించిందని దాని విలువ దాదాపు 3,10,000/-రూపాయలు ఉంటుందని వెంటనే అతన్ని అదుపులో తీసుకొని విచారించగా ఒరిస్సాకు చెందిన జితేంద్రకుమార్ అనే వ్యక్తి దగ్గర తక్కువ ధరకు కొని ఎక్కువ సరికి అమ్ముతూ అమ్ముకునే వాడినని తెలిపాడు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపి జితేంద్ర కుమార్ అనే నిందితుడు పరారి ఉన్నట్లు పరకాల సిఐ రంజిత్ రావు తెలిపారు.





# విగ్రహాల ప్రతిష్టాపనకు శెరవేగంగా ఏర్పాట్లు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 27:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయ, సాయిబాబా దేవాలయాల్లో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఏర్పాట్లను శెరవేగంగా పూర్తి చేస్తున్నారు. జూన్ 3 నుంచి 5 వరకు మూడు రోజులపాటు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న బాధితులు

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూరు మే 27 :



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో పూరి గుడిసెలో ఉంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఆర్థిక సహాయం చేస్తే ఇల్లు నిర్మించుకుంటామని అర్షం నాగమల్లు అధికారులను వేడుకుంటున్నారు వివరాల్లోకి వెళ్తే ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అర్షం నాగమల్లు తనకు గుంట భూమి కూడా లేదని రోజు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నానని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళు పథకానికి నేను పూర్తి అర్హుడనని అధికారులు నా యొక్క ఇళ్ళు ను పర్యవేక్షించి నాకు రెండవ విడత లోనైనా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని వేడుకుంటున్నానని తెలిపారు.

# ఉద్యమకారుల హామీలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

హైదరాబాద్ ఇందిరా పార్క్ మే 27 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు వేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు.చేయాలని మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నాడు ఆయన డిమాండ్ చేశారుఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వం.స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బత్తుల సోమన్న రంగారెడ్డి.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటి మాధవరెడ్డి సీనియర్ నాయకులు టీజేసి కోశాధికారి చంద్రన్న ప్రసాద్. సీనియర్ నాయకులు తుల్జా రెడ్డి. వైస్ చైర్మన్ భోగి పద్మ. బాకారం లావణ్య ధనలక్ష్మి. మచ్చ పద్మ సూరమళ్ళసతీష్. కవిత. అరుణ సుజ్జి రాణి. సుగుణ చంద్రకళ. తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు మునీర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ :



సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్ కు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని గ్రామ పంచాయితీ ఆవరణంలో మునీర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి సంతాపం ప్రకటించింది..ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్ .కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు అని,దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. సింగరేణి ప్రాంతంలో దిక్కు మొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్టయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిలబడి కోట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి , వెలుగు, నమస్తే తెలంగాణ, జనం సాక్షి పత్రికలో బ్యూరో చీఫ్, కాలమిస్ట్ గా వ్యవహరించారు... హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు. 'న్యూస్ ఈజ్ పీపుల్...పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్... లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని సల్మాన్ అన్నారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్, పి వై ఎల్, రంగాల నాయకులు కూడా పాల్గొని మునీర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, తులం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం సందీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య, పి వై ఎల్ నాయకులు రాయుడు, ఐజేయు ముఖ్య సలహాదారుడు బొజ్జ సునీల్, మండల ప్రచార కార్యదర్శి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్,నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్ , తాటి సుదర్శన్, దేవేందర్, వినయ్, దేసూ వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....



# నిన్న మొన్న కురిసిన వర్షాలకు ఇబ్రహీం మట్టి ఇల్లు పడిపోవడం జరిగింది...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా గుంతక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బురద పేట కాలనీ లో హుసేని మసీదు ముందర ఉన్న ముస్లిం ఇబ్రహీం తండ్రి గఫా హైమద్ అనే వారి మట్టి ఇల్లు ఇటీవల కురిసిన వర్షలకు మట్టి ఇల్లు పైకప్పు పడడం జరిగింది. ఆయన ఇల్లు పడిపోవడం వలన ఆయనకు ఇల్లు లేకుండా పోయింది.అలాగే ఇబ్రహీం కు ముగ్గురు పిల్లలు కుడా ఉన్నారు. పిల్లలను ఎక్కడ పెట్టుకోవాలో దిక్కు తోచని పరిస్థితి అయితే ఈ వానాకాల సీజన్లో ఎక్కడ ఉండాలి అనే బాధ సంద్రంలో ఆయన ఉన్నారు అన్నట్టు తెలుస్తుంది. మాలాంటికుటుంబాలను తక్షణమే ఆదుకొని ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకేమండల కమిటీలు

- క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు- పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే 27)

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండలాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫిషరిస్ చైర్మెన్, కమిటీ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్, జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ ల సమక్షంలో వివిధ మండలాలకు సంబంధించిన కమిటీ నాయకుల పేర్ల జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల నాయకులు బొజ్జ పవన్, సుప్రబాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, రమేశ్ రెడ్డి, తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, లింగం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రబాకర్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్, శంకర్, హావేలి ఘణపురం మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉమర్, మైసన్, మన్సూర్, బానీ, రాగి అశోక్, శివ రామక్రిష్ణ, అమరసేనా రెడ్డి, హరిత, పడిగే స్వరూప, ఆరీప్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గోన్నారు.



# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్న ఓరువాల సరిత

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం : మే:27



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్నారు.ఆదివారం నల్గొండలోని లీఫ్ హోటల్ లో జరిగిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ అవార్డును లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ మోహన్ మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హెడ్ బోర్డు నూనె సుదర్శన్, రీజినల్ సెక్రటరీ కోట్ల సాయి కిరణ్ చేతుల మీదుగా పంపిణీ అవార్డు ప్రదానం చేశారు. నెల రోజులు శిక్షణలో మోటివేషనల్ స్పీకర్ గా ఎలా మాట్లాడాలి ఎలా ఉండాలి అనేటటువంటి మెలకువలు నైపుణ్యపు శిక్షణ తరగతులు నిర్వహించారు.అనంతరం ఈ సందర్భంగా ఓరువాల సరిత మాట్లాడుతూ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న బాధ్యతతో, పక్క దారి పడుతున్న యువత, విద్యార్థులలో విలువలు పెంపొందించాలన్న తపనతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి తన వంతు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తా అన్నారు. తనలాగే ఇంకా ఎంతోమంది మహిళలు పెద్ద ఎత్తున ట్రైనర్లుగా తయారయ్యి సమాజంలో మార్పుని తీసుకురావాలని కోరారు. మహిళలు ట్రైన్ అయితే ప్రతీ ఇంటి నుండి మార్పు మొదలవుతుందని చెప్పారు. ఇంటికి ఒక ట్రైనర్ ఊరికి ఒక స్పీకర్ అనే ఇంపాక్ట్ నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మెంటర్లు, స్పీకర్స్ ట్రైనర్స్ కోట్ల సరిత, కవిత ,హర్షిత,గూడూరు అంజిరెడ్డి,గొట్టిముక్కల నరేష్, అడ్డు వెంకట్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి పువ్వాడ తదితర ప్రముఖులతో కలిసి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బానోతుకు నివాళులు

ప్రజాగొంతుక /ఖమ్మం /మే /27



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన మదన్ లాల్ భౌతిక కాయాన్ని ఖమ్మం కవిరాజ్ నగర్ రోడ్డు నంబర్ 16లో ఉన్న ఆయన నివాసానికి తరలించారు.విషాదవార్త తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రి అజయ్ కుమార్ లు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఖమ్మం చేరుకున్నారు. స్వర్గీయ మదన్ లాల్ పార్థివదేహాన్ని ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ (ఆర్జేసీ) తదితర ప్రముఖులు సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దివంగత నాయకుడు మదన్ లాల్ సతీమణి మంజుల, సోదరులు సుందర్ లాల్,మంగీలాల్, కుమారుడు మృగేందర్ లాల్, కూతురు మనీషా లక్ష్మీలను ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ తదితర ప్రముఖులు ఓదార్చి, పరామర్శించారు,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన అకాల మరణం గురించి తెలిసిన బంధుమిత్రులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.



# శీర్షిక: చదువు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చదువుకునుటకు  ఆసక్తి, జ్ఞాపకశక్తి చాలు
కార్పొరేట్ స్కూళ్ళల్లో ర్యాంకులు విజ్ఞానానికి
 కొలమానం కాదని గుర్తించండి ..!
విద్యార్థులలో ప్రతిభను వెలుగులోకి
తెచ్చే విధానం కావాలి అని గుర్తించండి..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు పూట పూటకు పరీక్షలు పెట్టి
 విద్యార్థులను యంత్రాల్లా తయారు చేస్తూ...
చదువాలి అన్న ఆసక్తి లేకుండా చేస్తున్నాయి..!
సమయస్ఫూర్తిలేని చదువులు మనకెందుకు
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు బండెడు హెూమ్ వర్క్ ఇచ్చి
 చిన్నారుల చిట్టి మెదడుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి..!
విలువలు నేర్పిన విద్య చిన్నారులకు కావాలి..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు అధునాతన బిల్డింగ్స్ చూపిస్తూ
డాంబికత్వం ప్రదర్శిస్తూ అధిక ఫీజులు వసూలుచేస్తూ
స్పెషల్ క్లాసులు అంటూ గంటల కొద్దీ పాఠాలు  చెప్తూ
 పిల్లల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారు..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు వసూలు చేసే అధిక ఫీజుల వల్ల
తల్లితండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోయి
పిల్లల భవిష్యత్తు మధ్యలోనే తుంచేస్తున్నారు..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

రచన:  మంజుల పత్తిపాటి (కవయిత్రి).
 చరవాణి 9347042218.

# అందరివాడు ఈ తహసిల్దార్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







బోనకల్ మండల తాహాసిల్దారుగా విశిష్ట సేవలు అందించిన అనిశెట్టి  పున్నం చందర్ ఇటీవలే బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు వెళ్లడం జరిగింది. ఆయన పదవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తు తాహసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ కుల రాజకీయ మతాలకు అతీతంగా చట్టపరంగా సేవలందించి తనదైన శైలిలో కృషి చేసి ఎవరిని నొప్పించకుండా మెప్పించి ఓ మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న వారి సేవలకు గుర్తుగా బోనకల్ మండల ప్రజల పక్షాన వారికి మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి బోనకల్ మండలంలోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ముఖ్య నాయకులు మండలంలోని ఆయా శాఖల అధికారులు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా అదే మండల కార్యాలయంలో పనిచేసి ఈ మధ్యనే నేలకొండపల్లికి ట్రాన్స్ఫర్ అయిన ఆర్ ఐ లక్ష్మణ్ నాయక్ ని కూడా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పూర్ణచందర్ మాట్లాడుతూ నాకు నా వృత్తిపరంగా సహకరించిన వివిధ పార్టీల నాయకులకు కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ ప్లేస్ విడిచి వెళ్ళటం బాధాకరమైన ఉద్యోగరీత్యా బదిలీ కాక తప్పదని నాకు సహకరించినట్లుగానే నూతనంగా వచ్చిన ఎమ్మార్వో కి కూడా సహకరించాలని బాధ తప్తమైన హృదయంతో మాట్లాడినారు. ప్రస్తుత ఎమ్మార్వో రమాదేవి మాట్లాడుతూ గతంలో పనిచేసిన తాసిల్దారులకు ఎలాగైతే మీ సహాయ సహకారాలు అందించారు మీరు నాకు కూడా మీ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల నాయకులను కార్యాలయ సిబ్బందిని కోరారు. అదేవిధంగా సీనియర్ పాత్రికేయులు తేనె వెంకట్ మాట్లాడుతూ ఇంతవరకు మేము నెగిటివ్గా వార్త రాయని తహసిల్దార్ లేడని కానీ మొదటిసారి నెగటివ్ మార్కు తెచ్చుకొని ఒక తాసిల్దారిగా పూర్ణచందర్ మిగిలిపోయారని తెలియజేశారు. వైసిపి మండల నాయకులు ఇరుగు జానేస్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వారి పార్టీతో సంబంధం లేకుండా వారి ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా వారి కులమతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి పిల్లలకు ఆదాయ కుల సర్టిఫికెట్లు ఇచ్చే దగ్గర నుండి పెద్దవారికి పొలం సమస్యల పైన ఇంకా వేరే సమస్యల పైన వచ్చిన ప్రతి ఒక్కరికి కార్యాలయం తరుపున సమగ్రంగా పని నిర్వహించి వారిని సంతోషపరిచి పంపించే వారని తెలియజేశారు. అలాగే వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారికి తహసిల్దార్ తో ఉన్న మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఎమ్మార్వో రమాదేవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు ఆత్మ కమిటీ చైర్మన్ రామ కోటేశ్వరరావు బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ బాబు మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు బీపీ నాయక్  మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చేబ్రోలు మల్లికార్జున రావు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు జగన్ మోహన్ రావు టిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బానోతు కొండ సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు వైసీపీ బోనకల్ మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్ మీ సేవ కేంద్రాల అసోసియేషన్ పెద్దలు   రేషన్ డీలర్ల సంఘం నాయకులు బోనకల్ మండల ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది మండలంలో గల  వివిధ పార్టీల లో ఉన్న ముఖ్య నాయకులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో

ఈపీఎఫ్ అవగాహన సమావేశం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: మే:27

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హలియా పురపాలక సంఘం కమిషనర్  మందడి రామదుర్గారెడ్డి అధ్యక్షతన ఈరోజు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భవిష్యనిధి  ఈపీఎఫ్ అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ , కంచర్ల శ్రీనివాస్ రెడ్డి మరియు ఈపీఎఫ్ సిబ్బంది సలీం , పాల్గొని, ఉద్యోగ భవిష్య నిధికి సంబంధించి ఉద్యోగి వాటా, సంస్థ వాటా, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, మరణానంతర లాభాలు మొదలైన అంశాలపై సంపూర్ణ సమాచారం అందించారు. సిబ్బంది నుండి వచ్చిన అనేక సందేహాలను క్లియర్ చేశారు.ఈ సమావేశానికి ఔట్ సోర్సింగ్ కార్యాలయ సిబ్బంది సముచితంగా హాజరై, ఆసక్తిగా పాల్గొన్నారు.




# రూరల్ ఎస్ ఐ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర రూరల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళు న్న కానిస్టేబుల్ శంకర్ కుమార్ ను రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మరియు వారి మిత్రులు పోలీస్ స్టేషన్ నందు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ  మండలంలో శాంతి భద్రతల విషయంలో శంకర్ ఎంతో నీతి నిజాయితీగా పని చేశారని, ఎక్కడున్నా విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ఉన్నత స్థానం అధిరోహించాలని ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీ భార్గవి కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ప్రెసిడెంట్లుగా విజయ్‌కుమార్,నర్సింహ

శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కీలక నియామకాలు



శంషాబాద్, మే 27 (ప్రజా గొంతుక): శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్‌లో కీలక నియామకాలు చేపట్టారు. పోసిరెడ్డిగూడకు చెందిన విజయ్ కుమార్, చిన్న గోల్కొండకు చెందిన నర్సింహను ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్లుగా నియమించారు. ఈ మేరకు పార్టీ నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లనగ్రోవిల సంజయ్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల గణేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాచమల్ల జగన్ పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మణికంఠ యాదవ్, అజయ్, బాలస్వామి, మనోహర్ యాదవ్, ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.నియమితులైన నాయకులు విజయ్ కుమార్, నర్సింహ మాట్లాడుతూ... "రాహుల్ గాంధీ నాయకత్వంపై పూర్తి నమ్మకంతో, అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ ఎస్సీ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం. పార్టీ పిలుపు మేరకు ప్రజల్లోకి వెళ్లి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు.ఈ సందర్భంగా సంజయ్ యాదవ్ మాట్లాడుతూ... "ఎస్సీ వర్గాల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని కలిగించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఈ నియామకాలు పార్టీ బలోపేతానికి తోడ్పడతాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు నిబద్ధతతో పని చేస్తారని నమ్మకముంది. గ్రామ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు ఎస్సీ సెల్ కార్యకలాపాలను మరింత చురుకుగా కొనసాగిస్తాం" అని వివరించారు.

# పరుగు పందెంలో విజయం సాధించిన బాలబాలికలు...

ప్రజా గొంతుక న్యూస్ మే 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అథ్లెట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న జిల్లా సబ్ జూనియర్స్ డే అండ్ %ఁ% నైట్ అథ్లెట్స్ చాంపియన్ షిప్ నిర్వహించారు. అందులో భాగంగా అండర్ 8, అండర్10, అండర్12, బాల బాలికలకు పరుగు పందాలు 60 మీటర్స్, 200 మీటర్స్ నిర్వహించారు. ఈ పరుగు పందాలలో రామవరం సాధన గ్రౌండ్ లో నిర్వహిస్తున్నటువంటి సమ్మర్ కోచింగ్ క్యాంపుకు చెందిన 6 బాల బాలికలకు సిల్వర్ మెడల్స్, బ్రోనజ్ మెడల్స్ సాధించారు. అండర్ 8 లొ రుత్విక, సృజన, 60 మీటర్స్, 200 మీటర్స్, లోను సిల్వర్ సాధించారు. హర్షిక షాట్ పుట్ లొ బ్రోనజ్ మెడల్ సాధించగా, నాశ్వక్ అండర్ 10 బ్రౌన్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ కోచ్ రియాజ్ పాషా మాట్లాడుతూ సమ్మర్ కోక్ కి పంపించడం వలన పిల్లల లొ ఉన్నటువంటి ప్రతిభను గుర్తించి  గత రాత్రి జరిగినటువంటి పోటీలకు తీసుకువెళ్లడం జరిగిందని తక్కువ సమయంలోనే పిల్లలు క్రీడలపై ఆసక్తి చూపడం వలన ఈ రోజున 60 మంది పిల్లలలో ఆరు మెడల్స్ సాధించగలిగామని ఇదే ప్రోత్సాహం తల్లిదండ్రులు మీరు చదివే పాఠశాలలో గుర్తిస్తే వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు తయారు చేయవచ్చు అని కోచ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మెడల్స్ సాధించిన తల్లిదండ్రులు కోచ్ రియాజ్ పాషాకి కృతజ్ఞతలు తెలిపారు.

# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలోని శ్రీ రామభద్ర ఆలయం లోని హుండీ దొంగతనం కేసులో 10 నెలల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధిస్తూ సుల్తానాబాద్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి డి గణేష్ తీర్పు ఇచ్చారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుంపుల రామభద్ర ఆలయ చైర్మన్ వేల్పుల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు  పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో 16.07.2024 న ఫిర్యాదు చేయగా అప్పటి పోత్కపల్లి ఎస్.ఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి,దర్యాప్తు చేసి కోర్టులో కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.శ్యాం ప్రసాద్ రావు సీ.డీ.ఓ జె. రాజు పీసీ, 2332 అండ్ లైజనింగ్ ఆఫీసర్  కోటేశ్వరరావు సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో  నిందితులు బొబ్బిలి సదానందం, పొన్నాల శివశంకర్, లకు 10 నెలల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా  విధిస్తూ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫోర్ట్ న్యాయమూర్తి  తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, లను పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ ని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ  అంబర్ కిషోర్ ఝా ఐ.పి.ఎస్ అభినందించారు.

# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం - వెంపటి రవితేజ

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం ప్రజా గొంతుక న్యూస్,(మే27) సూర్యాపేట :



జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద మంగళవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, జడ్సీ మాడుగుల మణికంఠ, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, డిస్ట్రిక్ ఆఫీసర్ జూలకంటి నాగరాజు, దాతలు యామా సుధాకర్ అరుణ, యామా ఉమా, తల్లాడ అశోక్, కందగట్ల రామకృష్ణ, రుద్రంగి శ్రీనివాస్, చందా వెంకన్న, కందిబండ సూరయ్య, వెంకన్న, రతన్ తదితరులు పాల్గొన్నారు.

# 184 కోట్ల రూపాయల మంజూరుపై బీసీ మహాసభ హర్షం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను తెలంగాణ బీసీ మహాసభ నాయకులు ఘనంగా సన్మానించారు

షాద్ నగర్, మే 27: చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జ్ నిర్మాణానికి పెద్ద మొత్తమైన నిధులు మంజూరైన నేపథ్యంలో బీసీ మహాసభ సభ్యుల ఉత్సాహం

షాద్ నగర్, మే 27 (ప్రజా గొంతుక):




తెలంగాణ బీసీ మహాసభ సభ్యులు తమ నాయకత్వంలోని పెద్ద విజయం అయిన 184 కోట్ల రూపాయల చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ మహాసభ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యూసెట్ శ్రీనివాస్, యువత విభాగం అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ పాల్గొన్నారు. ఈ సన్మానంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. బీసీ మహాసభ నాయకులు తమ సభ్యులకు స్పష్టంగా చెప్పారు "ఎన్నో సంవత్సరాల పాటు ప్రజలు ఎదురుచూసిన ఈ రైల్వే బ్రిడ్జ్ ప్రాజెక్టు ఇప్పుడు 184 కోట్లతో మంజూరు చేయబడినందుకు సంబరాలు జరుపుకుంటున్నాము. ఈ ప్రాజెక్టు ద్వారా షాద్ నగర్ పట్టణం, చటాన్‌పల్లి మరియు సమీప గ్రామాలు భారీ ప్రయోజనాలు పొందనున్నాయి. ఇది మా వర్గానికి, ప్రజలకు అభివృద్ధి వైపు ఒక కొత్త కదలిక" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్కూల్స్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరాటే చెన్నయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొడిచెర్ల యాదయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కూతలి వేణుగోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైద్య మండలి తనిఖీలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోలు సూరిపల్లి గ్రామల లో వికటించిన నకిలీ వైద్యుల వైద్యం ప్రాణ పాయం నుండి తప్పించుకున్న భాధితుడు నెక్కొండ పోలీస్ ల ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య మండలి తనిఖీలు మండలంలో అయిదుగురు ఆర్ ఎంపిలపై కేసు నమోదు టీజీఎంసీ మిడి మిడి జ్ఞానంతో అవసరం లేని ఇంజెక్షన్స్ తో చికిత్స ఇచ్చి ప్రజలను మోసం చేస్తునట్టు నిర్ధారణవివరాల లోకి వెళ్తే చెర్ల తండా మోర్ల బాడ్ తండా కు చెందిన అజ్మీరా తులస్య అలియాస్ తుల్సా , 50 సంవత్సరాలు గత నెల 07-ఏప్రిల్ ,2025 న వ్యవసాయ పనుల అనంతరం ఒళ్ళు నొప్పులు వచ్చి నీరసంగా ఉండడంతో చిన్న కోర్పోలు లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహిస్తూ ప్రతిరోజు తమ తండాకు వచ్చే బర్మావత్ మోహన్ ని సంప్రదించగా తమ ఇంటి వద్ద తొంటికి ఇంజెక్షన్స్ వేయగా అది గడ్డ కట్టి తీవ్రమైన నొప్పి జ్వరం రావడంతో మళ్ళీ సంప్రదించగా ఇంటి వద్దనే మరోసారి సెలైన్ పెట్టాడు తగ్గక పోవడం తో మరోమారు అతని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కి వెళ్లగా నొప్పి, గడ్డ ఉన్న స్థలంలో తనపై ప్రయోగాత్మ కంగా వివిధ రకాల ఇంజెక్షన్స్ ఇవ్వడం తో పాటు మళ్ళీ సెలైన్ లు పెట్టి చికిత్స చేయడంతో సమస్య జటిలం అవడం తో హుటాహుటిన తేదీ 12-04-2025 న నర్సంపేట లోని ప్రైవేట్ ఆసుపత్రి కి తీసుకెళ్లడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు గుర్తించి ఎమర్జెన్సీ గా రెండు సార్లు ఆపరేషన్స్ నిర్వహించి తొంటి తొడ కాలికి సోకిన ఇన్ఫెక్షన్ ని తొలగించ్చారని తరువాత ఆరోగ్య పరిస్థితి కాస్త కుదుట పడడం తో రోజు డ్రెస్సింగ్ లు నిర్వహించాలని చెప్పి డిశ్చార్జ్ చేశారు ఇంటి వద్ద చికిత్స అందుతున్న కూడా ఇన్ఫెక్షన్ ఇంకా తగ్గక పోవడం తో తొర్రూర్ లోని మరో ప్రైవేట్ హాస్పిటల్ లో సంప్రదించగా మరో సారి ఆపరేషన్ నిర్వహించారని సుమారు నెల రోజుల చికిత్స అనంతరం తన భర్త ఆరోగ్యం కాస్త కుదుట పండిందని ఆర్ఎంపి మోహన్ వచ్చిరాని వైద్యం చేయడం వల్ల వికటించి సెప్టిక్ అయ్యి తన భర్త నరకం చూసాడని, చావు అంచు ల వరకు వెళ్లి తిరిగి దేవుడి దయ వల్ల బతికాడని , ఇపుడు ఎటువంటి పని చేయలేక ఇంటి వద్దే ఉంటున్నాడ ని సదరు ఆర్ ఎం పి , బర్మావత్ మోహన్ చికిత్స వల్లనే అనర్ధాలు జరిగాయని అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అజ్మీరా తులస్య, భార్య అజ్మీరా బుజ్జి తనబంధువుల సహాయంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కి ఫిర్యాదు చేశారు నెక్కొండ పోలీస్ లు సదరు నకిలీ వైద్యుడు బి, మోహన్ పై ఎఫ్ ఐ ఆర్ ,106/2025 బి.ఎన్.ఎస్ 125 ఏ సెక్షన్ తో కేసు నమోదు చేయడం తో పాటు జిల్లా వైద్యాధికారి కి, వరంగల్ జిల్లా తెలంగాణ వైద్య మండలి సభ్యులకు సమాచారం ఇవ్వడం తో వైద్య మండలి సభ్యులు తనిఖీ చేసి సదరు నకిలీ వైద్యుడు బర్మావత్ మోహన్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చదివి డాక్టరు అవతారం ఎత్తి ఎటువంటి జ్ఞానం లేకుండా గత మూడు సంవత్సరాలు గా వచ్చిరాని వైద్యం చేస్తూ అమాయక తండా ప్రజలను మోసం చేస్తూ , వారి ఆరోగ్యం తో చెలగాటం ఆడుతూ సొమ్ము చేసుకోవడమే కాకుండా, తెలిసి తెలియని ఇంజెక్షన్స్ ఇస్తూ జబ్బు ముదిరేలా చేసి ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతునట్టు మరియు అతనికి చికిత్స చేసే ఎటువంటి అర్హతలు లేవని తనిఖీ అధికారులు గుర్తించారుఅలాగే సూరిపల్లి గ్రామం లో మహేశ్వర్ క్లినిక్ నిర్వాహకుడు ఎం,రమేష్ నెక్కొండ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న లావణ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు ఎం, రమేష్ అమ్మ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడుడి, అశోక్ రుద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు బి, రవి ల సెంటర్ లపై కూడ తనిఖీ లు నిర్వహించి సదరు ఆర్ ఎం పి లు గతం లో కాంపౌండర్లు గా పని చేసి వచ్చిన కొద్ది పాటి జ్ఞానం తో గ్రామీణ ఆదర్శ వైద్యులు అని గోడలపై వ్రాసి చట్ట విరుద్ధంగా బెడ్స్ ఏర్పాటు చేసి సెలైన్స్ పెట్టడం, అశాస్త్రీయ పద్ధతులలో ప్రమాదకరమైన ఇంజెక్షన్స్ ఇస్తునట్టు గుర్తించారు తనిఖీలో టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా వి,నరేష్ కుమార్ వరంగల్ జిల్లా హెచ్ ఆర్ డి ఏ అధ్యక్షులు, ఐ ఎం ఏ ఆంటీ క్వాకరీ కమిటీ సెక్రటరీ డా కె,వెంకట స్వామి, డా టి, నవీన్, నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ పోలీస్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు ఈ నకిలీ వైద్యులపై ఎన్ ఎం సి , ఏ సిటీ, 34,54, టిఎస్ ఎంపీఆర్ , ఏ సిటీ 22, బిఎన్ఎస్ 18,19 ప్రకారం కేసులు నమోదు చేశారు గ్రామీణ ఆదర్శ వైద్యులు , ఆర్ ఎం పి, పి ఎం పి అని రాసే వారంతా దొంగ వైద్యులు అని వారికి చికిత్స చేసే ఎటువంటి అర్హత లేదని వారు వైద్యులుగా చికిత్స చేయడం చట్ట ప్రకారం నేరం , వీరిలో చాలా మంది లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ గర్భ విచ్చిత్తి ని ప్రోత్సహిస్తున్నారని వారి వద్దకు వెళ్లి చికిత్స తీసుకొని మోస పోవద్దని మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే చట్ట ప్రకారం అల్లోపతి వైద్యులనీ వారు మాత్రమే అల్లోపతి ప్రాక్టీస్ చెయ్యాలని అటువంటి వారిని %ఫ్ట్రజాం,//శీఅశ్రీఱఅవ్ంఎఎ,ఱఅ/సశీఔశీతీం/ %వెబ్ సైట్ లో గుర్తించాలని, నకిలీ వైద్యులపై సమాచారం వాట్సాప్ ద్వారా 91543 82727 ఇవ్వాలని వైస్ చైర్మన్ డా జి, శ్రీనివాస్ తెలిపారు

# సిరిసిల్ల క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం...

కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల వీరేశం



నేషనల్ హెరాల్డ్ కేసు,మిస్ వరల్డ్ అవమాన ఘటన,ప్రజల దృష్టిని మళ్లించడానికే సిరిసిల్లలో ఇలాంటి కుట్రలు జరుగుతుందని,సిరిసిల్లలో మాజీ మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి యత్నించగా నాయకులు ధైర్యంగా అడ్డుకున్నారు. అయితే వారి పై దాడి చేసిన చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు. ఈ ఘటనపై కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అని చెప్పుకుని గద్దె ఎక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రౌడీ పాలన చేస్తూ ప్రశాంతంగా ఉన్న నాయకులపై దాడులకు దిగడం సిగ్గుచేటు అని తెలియజేశారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే దాకా ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని నిరంతరం నిలదీస్తామని అన్నారు.

# తెలంగాణ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా మట్టపర్తి రమేష్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్తగూడెం )26న స్టేట్ ఒలంపిక్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి సమక్షంలో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్ అశోక్ హైదరాబాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రతాప్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సెక్రెటరీగా ధనుంజయ్ గౌడ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్, ట్రెజరర్ గా కే కృష్ణని మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ గా మట్టపర్తి రమేష్ ను ఎన్నుకోవడం జరిగినది.మట్టపర్తి రమేష్ ఎన్నికవడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు పుట్ట శంకరయ్య, క్రిస్టోఫర్ బాబు, క్రీడా సంఘాలు మరియు పుర ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.



# తిరుమలగిరి మండల ఐ యన్ టీయూసిఅధ్యక్షులు నియామకం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: మే: 27




నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% తిరుమలగిరి మండలఐ యన్ టీ యూ సి అధ్యక్షులుగా షేక్ చాంద్ పాషాకు నియామక పత్రం అందజేసిన మాజీ సి ఎల్పీ నేత కుందూరు జానారెడ్డి , జిల్లా ఐ యన్ టీ యూ సిఅధ్యక్షులు అంబటి సోమన్న నియామక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ. తన నియామకానికి సహకరించిన యంపి రఘువీర్,ఎంఎల్ఏ జయవీర్,మరియు తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నియోజకవర్గ ఐ యన్ టీ యూ సిఅధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, లకు కృతజ్ఞతలు,తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో కార్మిక సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చైతన్యం నింపే'గ్రామ బాట'

## మాస్ ఉద్యమం జోష్‌లో

ఐక్యతే ఆయుధం %-% ఎదుగుదలే లక్ష్యంశంషాబాద్‌లో బీసీ నాయకుల పౌరుషం చాటిన సభ

శంషాబాద్, మే 27 (ప్రజా గొంతుక ప్రతినిధి):



బీసీ సమాజాన్ని చైతన్యపరచే దిశగా మన ఆలోచన సాధన సమితి (మాస్) చేపట్టిన గ్రామ బాట కార్యక్రమం శంషాబాద్‌లో ఉద్వేగభరితంగా సాగింది. నర్కూడ రోడ్డులోని పద్మావతి ఫంక్షన్ హాల్ వేదికగా మంగళవారం జరిగిన ఈ సమావేశానికి పంతంగి విఠలయ్య అధ్యక్షత వహించగా, రాళ్లబండ పవన్ కుమార్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు, గడ్డం నరసింహా గౌడ్లు మాట్లాడుతూ "బీసీలు వెనుకబడి ఉన్నారు. ఉద్యమమే మార్గం. ప్రజలతో నేరుగా కలిసే గ్రామ బాట మాదిరి కార్యక్రమాలే మార్పుకు చిహ్నం. మాస్ మంట వెలిగిస్తోంది. దీన్ని ప్రతి గ్రామానికీ తీసుకెళ్లాలి" అని వ్యాఖ్యానించారు. శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ "బీసీ వర్గాలు తమ సామర్థ్యాన్ని గుర్తించాలి. మాస్ చేసిన ఈ గ్రామ బాట కార్యక్రమం మాలో నమ్మకం కలిగించింది. వర్గ భేదాలను పక్కన పెట్టి ఐక్యంగా పోరాడితే బీసీలను ఏ శక్తీ అడ్డుకోలేదు. ప్రతి బీసీ కుటుంబానికి మాస్ మెసేజ్ చేరాలి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రసాద్, పంతులు చెన్నయ్య, సిద్దులు, రమేశ్వరయ్య, దనరాజ్ యాదవ్, అశోక్ రజక, బాల మల్లేష్, గణేష్, అక్కి నర్సింహులు, నేరెళ్ల దేవేందర్, ఆవుల వెంకట్ యాదవ్, గోద మల్లికార్జున్, పెద్దవురా బ్రహ్మయ్య, నాంపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా

## ఏర్పాట్లు... అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ %ఒ%బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి పి. కరుణాకర్ ఏ సి పి.జి. కృష్ణ %=ఙా% గంగయ్య కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నెహ్రూ 61 వ వర్ధంతి సందర్భంగా

## ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





దేశ మాజీ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయమని ఐఎన్టియుసి అచ్చంపేట తాలూకు అధ్యక్షులు మహబూబ్ అలీ అన్నారు. మాజీ భారత ప్రధాని, దేశానికి ఎన్నో విశేష సేవలు అందించి దేశాన్ని అద్భుతంగా విజయం వైపు నడిపించిన మాజీ భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి అచ్చంపేట తాలూకు అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలతో మాజీ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ అప్పట్లోనే దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రజా సంస్కరణలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని, ఆయన చేపట్టిన సంస్కరణల వల్లనే ఇప్పటికీ ఈ దయ్యం అభివృద్ధి పథంలో సాగుతుందని, ఒక ఆర్థిక మంత్రిగా, భారతదేశపు మొదటి ప్రధానమంత్రిగా విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి యువతి యువకులు చదివి బాగుపడాలని సదుద్దేశంతో, ఆర్థిక రంగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి ఆర్థిక రంగాన్ని అభివృద్ధి పరిచిన భారత మొదటి ప్రధానమంత్రిగా జవహర్ లాల్ నెహ్రూ పిల్లలపై ఉన్న అపారమైన ప్రేమతో చాచా నెహ్రూగా పేరుగాంచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీపీ రామనాథం, పాల శీతలీకరణ చైర్మన్ దొడ్ల నర్సయ్య యాదవ్, కౌన్సిలర్ గౌరీ శంకర్, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, ఐఎన్టీయూసి అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండీ గౌస్ పాష, సేవాదళ్ తాలూకా అధ్యక్షులు జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస చారి, ఐఎన్టీయూసి బల్మూర్ మండల ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్,లాలు యాదవ్, సీతారాం నాయక్, ఈశ్వర్ నాయక్, ఇస్లావత్ రాము నాయక్, రామావత్ వినోద్, శేఖర్, శంకర్, పాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో చెప్పిన లోన్ ఇవ్వని బ్యాంక్ అధికారులు-బ్యాంక్ అధికారులు క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు.-పండిన పంట మిత్తి కట్టడానికే సరిపోని దుస్థితి-లోన్ ఇవ్వకపోవడంతో అప్పుల ఊబిలోకి ఆదివాసి పోడు రైతులు ప్రజాగొంతుక: మే 27 :కోటపల్లి






పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు బ్యాంక్ అధికారుల నుండి నిరాశే ఎదురయింది. కోటపల్లి మండలంలోని సిర్స లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందర మంగళవారం పోడు రైతులు ఆందోళనకు దిగారు. బ్యాంకు అధికారులు ఆదివాసి రైతులను బ్యాంక్ చుట్టు తిప్పుకొని చివరికి పోడు రైతులకు ఎవ్వరికీ కూడా లోన్ ఇవ్వము అని తేల్చి చెప్పడాన్ని తీవ్రంగ ఖండిస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టీ ఏ జి ఏస్ ఆధ్వర్యంలో సిర్స లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందర నిరసన చేసి మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం మాట్లాడుతూ, పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని రెండు సంవత్సరాల కాలంగా తిరుగుతున్నప్పటికీ క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం వలన ఆదివాసి రైతులు చాలా నష్టపోయారని , ఈ విషయాన్ని గురించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్, అదేవిదంగా జిల్లా కలెక్టర్కు ఐటిడిఏ పిఓ కి విన్నవించుకోవడం జరిగింది. అపుడు వీరు స్పందిస్తు ఆదివాసీలందరికి అందుబాటులో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉందని,లావాదేవీలు కూడా ఈ బ్యాంకు తోనే ఉన్నాయి కాబట్టి పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంపై బ్యాంక్ అధికారులు స్పందిస్తూ పైనుండి ఆదేశాలు వచ్చాయి కాబట్టి పోడు రైతులకు క్రాఫ్ లోన్ ఇస్తాము ఒక నెల రోజులు ఓపిక పట్టండి మే నెల మొదటి వారం నుండి క్రాఫ్ లోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు బ్యాంక్ అధికారులు ఏ ఒక్క రైతుకు కూడా క్రాప్ లోన్ ఇవ్వలేదు. కాబట్టి ఇప్పటికైనా బ్యాంక్ అధికారుల తీరును మార్చుకొని ఆదివాసి పోడు రైతులందరికీ క్రాఫ్ లోన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నమని తెలిపారు. లేనియెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడే సుమలత, జిల్లా నాయకులు ఆత్రం శ్రావణ్, జిల్లా నాయకులు తలండి ముత్తయ్య, ఆత్రం చిన్నన్న, కొమరం లచ్చయ్య, కొమరం సమ్మయ్య, మడే సమ్మయ్య, కోర్తి సమ్మయ్య, కొడిపె రామక్క, ఆత్రం సంపత్, తలండి శ్రీను, మానేపల్లి బాపు మరియు వివిధ గ్రామాలలో వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు

## విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలి రండి

రుద్రపోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హన్మకొండ జిల్లా ఇంచార్జ్

మే 27 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు ఈ రోజు ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడారు మరియుఅదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారుధర్మసాగర్ మండలంలోని ఎమ్మార్పీ ఎమ్మెస్ పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్, మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండల కేంద్రం రాజీవ్ స్మారక భవనంలో పండిత్ జోహార్ లాల్ నెహ్రూ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజర్ సెక్రెటరీ నల్ల నరసింహా ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య ఐఎన్టియుసి డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ పిసిసి ఆదివాసుల విభాగం కన్వీనర్ గుండాడి సత్యనారాయణ ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

# మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి రమేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సత్యనారాయణ శ్రీనివాస్ రాజ్, వెంకటేశ్వరరావు కు మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.రమేష్ మరియు పి ఎస్ ఐ నవిత మరియు సిబ్బంది పోలీస్ స్టేషన్ నందు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ డి.రమేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో సిబ్బంది ఎంతో నీతి నిజాయితీగా పని చేశారని ఎక్కడున్నా విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఈ సందర్భంగా మధిర టౌన్ ఇన్స్పెక్టర్ డి రమేష్ కోరారు.ఇట్టి కార్యక్రమంలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి రమేష్ ఎస్ ఐ నవిత పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లోపేర్లునమోదుచేసుకోవాలి

– సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

2024-25 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేసే గిగ్, ప్లాట్ ఫాం కార్మికులను కలుపుకొని సామాజిక భద్రత విస్తరిస్తున్నట్లు తెలిపారు. 2025-26 సంవత్సరాలకు సంబంధించి ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి యోజన, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను ఇట్టి కార్మికులకు విస్తరిస్తున్నామని, ఈ శ్రమ పోర్టల్ లో కార్మికుల నమోదు చేసుకుంటే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 31 వరకు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని కొరియర్ హెూమ్ సర్వీసెస్ ,ఫుడ్ డెలివరీ ,ఏసీ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్స్ తో పాటు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ,జొమాటో సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ వినియోగించుకోవాలని, తప్పనిసరిగా ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బీసి విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను సమర్పించాలి

– జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

2024-25 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ నందు చదువుతున్న 9వ తరగతి %ఙ% 10వ తరగతి బీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను సమర్పించాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు మించి ఉండకూడదని, మీసేవ ద్వారా తహసిల్దార్ చేజారి చేయబడిన ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బీసీ కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ తో విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ %ప్ట్రజూ:7/వశ్రీఖఅస్త్రుఖువజూఖం.ఎన్త్రస్త్ర.ప్త్రశీజ.ఱఅ%. ద్వారా దరఖాస్తు చేసుకొవాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు 9 10వ తరగతి బీసీ విద్యార్థిని విద్యార్థులు ఫ్రెష్ రెన్యువల్ ఉపకారవేతనాల దరఖాస్తులను చేసుకునేలా చూసి అట్టి దరఖాస్తులను వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్కానింగ్మిషన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా, జి. అన్నా ప్రసన్నకుమారి,

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, జిల్లాలో 31 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయిని అన్నారు. వీటిలో ప్రతి నెల కొన్నింటిని తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరం అని, మా దృష్టి కి రాకుండా, ఇప్పటికైనా స్కానింగ్ మిషన్ కలిగి వున్న హాస్పిటల్ లు ఏమైనా వుంటే పి. సి. పి. ఎన్.డి.టి. చట్టం 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని అన్నారు. లేనిచో కఠిన చర్యలు చట్ట ప్రకారం తీసుకోక తప్పదు అని అన్నారు.గోదావరిఖని లోని లోటస్ స్కాన్ కేంద్రం రిన్యూవల్ కొరకు, పెద్దపల్లి లోని తిరుమల ఆసుపత్రి న్యూ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు సమర్పించగా, సలహా కమిటీ పరిశీలించి జిల్లా అప్రోప్రేయేట్ అథారిటీకి సిఫార్సు చేసినారు.ఈ మధ్య తనిఖీ చేసిన స్కానింగ్ కేంద్రాలు మరియు తీసుకున్న చర్యలను, ఎదుర్కొన్న ప్రతి బంధకాలను ఈ కమిటీలో సమీక్షించారు. ఈ సంధర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి.రాకేష్ చట్ట పరమైన సలహాలు ఇచ్చారు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు, మరియు ఇంకా తనిఖీలు పెంచాలి అని అన్నారు.ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. స్రవంతి, గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, జగన్ డి.పి. ఆర్. ఓ. పాల్గోన్నారు.

# ఎలాంటి పర్మిషన్ లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఈర్ల రాహుల్ ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటికే జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో కాకతీయ,న్యూ డైమెన్షన్, శ్రీ చైతన్య పేరుతో పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభమై బహిరంగంగా అడ్మిషన్లు తీసుకుంటా ఉంటే ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తా ఉన్నది ఈ సరైన ప్రభుత్వం వెంటనే ఈ పాఠశాలలపై ఉన్న ప్రేమ వీడి ప్రభుత్వ బడులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలన్నారు ఒకవైపు ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తామని చెప్తూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ అనుచరులే కార్పొరేట్ పాఠశాలలు తీసుకొచ్చి వేలకు వేలు పేద మధ్యతరగతి తల్లిదండ్రు దగ్గర లాక్కున్న ప్రయత్నం చేస్తున్నారు అన్నారు వెంటనే జిల్లా విద్యాధికారి స్పందించి ఎక్కడైనా అనుమతులు లేని పాఠశాల పై చర్యలు తీసుకోవాలన్నారు చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ గా భువనగిరి పట్టణ కమిటీగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఈర్ల కార్తీక్, భవాని శంకర్,సహాయ కార్యదర్శి మహేష్,సతీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయి చౌడమ్మ జాతరలో ప్రత్యేక పూజలు.

పొంగులేటి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి. తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.



తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో మంగళవారం యాదవుల ఆరాధ్య దైవం చౌడమ్మ తల్లి జాతరలో పొంగులేటి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం జాతరలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. చౌడమ్మ తల్లి జాతర ఎంతో భక్తిశ్రద్ధలతో చేయడం ఆనందదాయకమని ఆయన అన్నారు. యాదవులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని ఆ తల్లి దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలని ఆయన అమ్మవారి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. తమరు దయాకర్ రెడ్డి రాక సందర్భంగా భక్తుల ఆనంద ఉత్సవాల కేరింతల మధ్య పండుగ కోలహాలంగా సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్, కొప్పుల అశోక్,బుద్ధ కనకయ్య,గూడూరు ఉపేందర్,గుండాల ఎల్లయ్య, దామర్ల కృష్ణ,కొత్తపెల్లి కృష్ణ, పల్ల వెంకన్న, ఏనుగంటి కృష్ణ, వీరబోయిన ఉపేందర్, కొత్తపెల్లి మల్లయ్య, ధర్మపురి ముత్తయ్య, బండారి శ్రీను,గూడూరు ఉమ్మయ్య, దామర్ల సతీష్,సురిగి రాములు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హుండీలలెక్కింపుకందనవోలు శ్రీశైలం

ప్రజా గొంతుక డెస్క్ (మే 27 ):




జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,74,99,234/-నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (29.04.2025 నుండి 26.05.2025 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 120 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 377 యుఎస్ఏ డాలర్లు, 25 సింగపూర్ డాలర్లు, 10 కెనడా డాలర్స్, 15- ఆస్ట్రేలియా డాలర్లు, 200 యుకే పౌండ్సు, 30-ఈరోస్, 21%-% కువైట్ దినార్, 1000- వియత్నాం డాంగ్స్, 44- మలేషియా రింగిట్స్, 1000- జపాన్ ఎన్స్, 10- మాల్దీవుల రుఫియాస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివా సరావు, డిప్యూటీ కార్యనిర్వ హణాధి కారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ మృతి పార్టీకి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ మాజీ ఎమ్మెల్యే సండ్ర వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని ఎల్లప్పుడూ ప్రజలకు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్ గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు ఏదునూరి శ్రీను పాల్వంచ రాజేష్,కొమ్ము విజయ్ సరిపూడి గోపి సందేశ్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ రాంబాబు నరేష్ తదితరులు ఉన్నారు.

# జీవాలకు ప్రభుత్వం ఉచితంగా నట్టలమందులుపంపిణీ చేయాలి

–రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




గొర్రెలు మేకలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు.మంగళవారం చౌటుప్పల్ వృత్తిదారుల భవనంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం కొండె శ్రీశైలం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జీవాలకు ఉదయం పూట మందల వద్దనే ప్రభుత్వ వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఉందనే సాకుతో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల నుండి తప్పించునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.గొర్రెల మేకల పెంపకందార్ల సమస్యల పరిష్కారం కోసం జియంపియస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహా,జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహా,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, కార్యదర్శి మద్దెపురం రాజు,సీనియర్ నాయకులు చేగూరి నర్సింహా,నారి వెంకటేష్,చలమంద రాజు,రాజేష్, జెనిగల యాదయ్య,నెల్లికంటి జంగయ్య,దుర్గం అయిలయ్య, బాలెం శంకరయ్య,గజ్జి పాండు,బీమనబోయిన బాలరాజు,నారి బాలకృష్ణ,రామస్వామి,బద్దుల లింగయ్య పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలి...అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రతి మీసేవా కేంద్రంలో సిటిజన్ చార్టర్ ఏర్పాటు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సంబంధిత అధికారులు, మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,, ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో అవసరమైన పెయింటింగ్, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు వివరాలను ఏర్పాటు చేసుకోవాలని అదనప కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇతర ముఖ్యమైన పత్రాల జారీ అంశంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విధులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మీసేవా కేంద్రాల నిర్వహణ పట్ల ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎవరైనా ఆకస్మికంగా తనకే నిర్వహించ వచ్చని అన్నారు.మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసు కు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజులలో సర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజెన్ చార్టర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీ- సేవా కేంద్ర నిర్వాహకులు సరిగ్గా పని చేస్తే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రజల నుంచి సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న మేరకు మాత్రమే నగదును తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నాలరు.

# పత్రిక ప్రకటన..

ప్రజా గొంతుక పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి పట్టణ వాసులకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ , పెద్దపల్లి నందు గల సర్వీసింగ్ సెంటర్ ను అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు తేదీ: 06.06.2025 రోజున ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వ ఐ. టి. ఐ. పెద్దపల్లి నందు వేలం జరుపబడును. ఇట్టి వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు తేదీ: 28.05.2025 నుండి 04.06.2025 వరకు ప్రభుత్వ ఐ. టి. ఐ పెద్దపల్లి కార్యాలయము పని వేళలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధరఖాస్తు పొందగలరు. ఇట్టి ధరఖాస్తు తో పాటు రూపాయలు 15000/- ధరావతు మొత్తం ( ఈఎండి ) డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణ ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐ. టి. ఐ పెద్దపల్లి పేరుపై చెల్లుబాటు యగు విధముగా తేదీ :04.06.2025 సాయంత్రం 5.00 గంటల లోపు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ , పెద్దపల్లి కార్యాలయములో దాఖలు పర్చగలరని జి. శ్రీనివాస్, ప్రిన్సిపల్ (ఇంచార్జ్) తెలిపినారు. ఇతర సమాచారం కొరకు మొబైల్ . నెం.9703113881,9989616132 లకు సంప్రదించగలరు.



# అన్ని దానాల కన్న అన్నదానంమహా గొప్పది

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు ఈ అమావాస్య రోజున ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు.శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం మహా గొప్పది అని అన్నారు అన్నదానం నా చేతుల మీద ప్రారంభించడం నా జన్మ ధన్యమైనదని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు అమావాస్యన్న కార్యక్రమం లో ముఖ్య అతిథి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రముఖులు మంచిగంటి భాస్కర్ గుప్తా సోమారం సత్యగుప్త కాంసెట్ చంద్రశేఖర్ గుప్తా పోలాడు వెంకటేష్ గుప్తా నాంపల్లి శ్రీనివాస్ గుప్తా దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా తడకమళ్ళ శ్రీనివాస్ గుప్తా దాచేపల్లి రాజు విజయ్ కాంసెట్టి ప్రభాకర్ గజ్జల భాస్కర్ గోరంటి నరసింహరాజు మంచి కంటి రమేష్ చెరుకు అశోక్ గట్టు రఘు రాములు



# కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం వెంటనే తరలించాలి

ప్రజాగొంతుక,చౌడాపూర్:

అకాల వర్షాల దృష్ట్యా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైసుమిల్లులకు తరలించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా కవర్స్ కప్పుకోవాలని రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రం వద్ద మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు.ధాన్యం ఆరిన వెంటనే కాంటాలు వేయాలని రైతులకు సూచించారు.కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే బిల్లు చేసి పది,పదిహేను రోజులలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయేలా నిర్వాహకులు పని చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోకటం శివశంకర్,మురలీకృష్ణ పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు మే 27,



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని ఈరోజు మంగళవారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు.

# పెద్దపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు – జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహణ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు ఎంపిక చేసిన లబ్ధిదారులకు వాటిని అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని చింతపల్లి రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,, డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు , త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని కలెక్టర్ తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని, ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 10 లోపు మంత్రి వర్యుల సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్ధిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# బాలవిహార్ పార్క్ సుందరి కరణ పనులు చివరిదశ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 27,



రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న బాలవిహార్ పార్క్ సుందరీకరణ పనులు త్వరలోనే పూర్తి అవనున్న సందర్భంగా పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఎక్విప్మెంట్స్,పెద్దవాళ్లకు ఓపెన్ జిమ్ ఐటమ్స్ మంజూరు అయిన సందర్భంగా ఈరోజు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ డీఈ నరేందర్,ఏఈ దివ్య తో కలిసి ప్లే ఎక్విప్మెంట్స్,ఓపెన్ జిమ్ పరికరాలు ఎక్కడపెట్టాలో ప్రదేశాలను పరిశీలించి,పార్క్ లో చివరి దశలో ఉన్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించి,వారం రోజులలో ప్లే ఎక్విప్మెంట్స్,ఓపెన్ జిమ్ పరికరాలు పనులు ప్రారంభం కావాలి అని ఆదేశించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో సిఎం మల్లేష్,మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపురం ఐలేష్,శ్రీకాంత్ నాయక్,సామ్రాట్,రాంజీ,హన్మంతు,రమేష్,నాయుడు,ధనసిరి ప్రకాష్ తదితరులు.

# కామ్రేడ్ పి.డి.ఎస్.యు లింగన్నకు విప్లవ జోహార్లు..

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి, పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి, యువజన ఉద్యమాలకు తీరని నష్టం అని విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి హక్కులకై అవిశ్రాంతంగా ఉద్యమించి, పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన కామ్రేడ్ వీరబోయిన లింగయ్య అకాల మరణం ప్రగతిశీల విద్యార్థి, యువజన ఉద్యమాలకు తీరని నష్టం సూర్యాపేట జిల్లా విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో నీకంటూ ఓ పేజీ రాసుకున్నావు, అసమానతలు లేని నూతన సమాజంకై విప్లవోద్యమాన్ని ఉగ్రూతలూగించిన జన్ను బాయ్ పుట్టిన గడ్డపైనే జన్మించి కామ్రేడ్ జన్ను స్ఫూర్తితో విప్లవోద్యమం వైపు అడుగులు వేశావు. విద్యార్థి నాయకుడిగా కుల, మత రహిత సమాజం కోసం, దోపిడీ లేని, ఒక మనిషిని మరో మనిషి దోచుకోవడానికి వీలులేని సమాజం కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వామ్యం అయ్యావు.పీడిత ప్రజల విముక్తి పోరులో ఎర్రజెండానే ఏకైక మార్గంగా భావించి నమ్మిన విలువల కోసం పనిచేశావు, పాలకుల ప్రలోభాలకు తలవంచకుండా ప్రశ్నించే తత్వానికి పదును పెట్టాడు . నీ లక్ష్యం పరిపూర్తి కాకుండానే పుట్టెడు సోకాన్ని ఉద్యమ సహచరులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మిగిల్చి నిస్క్రమించావు. అమరుడా ఓ లింగన్న నీఆశయ సాధనకై కడవరకు విప్లవ కమ్యూనిస్టుగా దోపిడి రహిత సమాజంకై ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు మందడి శ్రీధర్, పవన్ మహేష్ నవీన్ వినయ్ రాకేష్ భరత్ ప్రవీణ్ కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై,నిసస్పెండ్,చేయాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప.**

**ప్రజా గొంతుక ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా.**

దళితుడిని తీవ్రంగాకొట్టి దాడి చేసి హింసించిన రాజోలిఎస్సైజగదీష్,ను వెంటనేసస్పెండ్,చేయాలనీకెవిపిఎస్,జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంచిన్నధన్వాడకుచెందినమూగరాజశేఖర్ ఎస్సీ మాదిగను మే 23.2025నరాజోలిపోలీస్ స్టేషన్,కుమధ్యాహ్నం సుమారుగారెండుగంటల సమయంలో ఎస్సై జగదీష్,మూగరాజశేఖర్ ను పిలిపించి సివిల్ కేసువిషయంలోరాజశేఖర్,నుబెదిరించిబూతులుతిడుతూబూటుకాలితోస్టేషన్,లోవిపరీతంగా దోమ్మలపై తన్ని చెంపపై బూట్,కాలుతోతన్నిమాదిగలంజాకొడకాఅనితిట్టి కొట్టడం జరిగిందనీ కర్రెప్ప అన్నారు. పోలీస్ స్టేషన్లోపోలీసులసమక్షంలో ఎస్సై జగదీష్ ఒక దళితున్నిఈవిధంగాతన్నిచట్టాన్నితనచేతుల్లోకితీసుకునివిచక్షణరహితంగా ఆయనను కొట్టి వేధించిన ఎస్సై జగదీష్ పైఎస్సీఎస్టీఅట్రాసిటీకేసునమోదుచేసిసస్పెండ్ చేయాలనీ జిల్లా ఎస్పీ చోరవ తీసుకొని విధుల నుంచి తొలగించాలని ఆయనడిమాండ్,చేశారు.ఎస్సైజగదీష్,గతంలో కూడా ఇలాగే ఒక దళితునీపట్లవ్యవహరించాడు కనుక అదేపోలీస్ స్టేషన్లో ఎస్సై జగదీష్ పై 166 సెక్షన్ 330 331 %=/ష% 34,35,1860 ఐసీపీ ప్రకారంఅదేపోలీస్,స్టేషన్లో ఎస్సై జగదీష్ పై కేసు నమోదుచేయాలని,కెవిపిఎస్,జిల్లాప్రధానకార్యదర్శి కర్రెప్ప డిమాండ్ చేశారు.లేనిపక్షంలోఆందోళనకార్యక్రమాలుచేపడతామనిఆయనహెచ్చరించారు.ఇట్టికార్యక్రమానికికెపిఎస్,జిల్లాఉపకార్యదర్శిఎం.ఆంజనేయులు ,నారాయణ,శాంతిరాజుతదితరులుపాల్గొన్నారు.

# మొలకెత్తిన ధాన్యం.. కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న వడ్లు

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి




ప్రజాగొంతుక,చౌడాపూర్:నాలుగైదు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి మొలకెత్తుతున్నది.దీంతో రైతులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.కొనుగోళు ,,కాంటా వేసిన బస్తాలను తరలించడంలో జాప్యం చేస్తుండడంతో నష్టపోవాల్సి వస్తున్నదని ఆవేదన చెందుతున్నారు.చౌడాపూర్ మండలం అడవి వెంకటాపూర్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద రైతులు మొలకెలెత్తుతున్న వడ్లను చూపిస్తూ.. కేంద్రానికి వడ్లు తీసుక వచ్చిన సరైన సమయానికి ప్రభుత్వం కొనకపోవడంతో తమ రెక్కల కష్టం వర్షం పాలవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనాలని డిమాండ్ చేసారు.ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం చేతికి అందేలోగా అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని, అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోనే మొలకెత్తే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసిందని,తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్దేనని గుర్తు చేశారు.ఇప్పటికి అయిన అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేసి రైతుల ఇబ్బందులను తీర్చాలి.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్,జుబేర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు రావడం అణగారిన వర్గాలకు దక్కిన గౌరవం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న ఢిల్లీ నుంచి వరంగల్ నగరానికి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున స్వాగత ర్యాలీలో పాల్గొనే విధంగా వాహనాలతో ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని కోరుతూ సమావేశంలో ప్రకటించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పాకాల కుమార స్వామి, బందారం చిరంజీవి మాదిగ,మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి, కర్రె ప్రకాష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అల్వాల అనిల్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు అల్వాల వి జయ్ మాదిగ,కొల్లూరి సంపత్ మాదిగ,అల్వాల రాజేష్ మాదిగ,బావాండ్లపల్లి సంజయ్ మాదిగ, కర్రె నవీన్ మాదిగ, అల్వాల శ్రీకాంత్ మాదిగ, కర్రె సురేష్ మాదిగ,కర్రె సుమన్ ,ఉప్పరి వెంకటేష్ అల్వాల పవన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు..

## ఇర్రి రమణారెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న నాయకులు






ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో జననేత, ప్రజా నాయకుడుజనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరిపారు. పలువురు నాయకులు శాలువలతో సన్మానించారు.

ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందు, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మూషిని సునీత రాజు, మాజీ ఎంపిటిసి కర్నాల వేణు, డైరెక్టర్ చందు, పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్, మల్లేశం ,బాల సిద్ధులు, అనిల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.